నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శనివారం 30 ఆగస్టు 2025 - పేజీలు 8








# కల్తీమయం

ఇందు గలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు చాలా ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బ తింటోంది.. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు.. కల్తీ వస్తువులతో చేసిన ఆహార పదార్థాలు, తినుబండారాలను అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.. ధనార్జనే ధ్యేయంగా అక్రమార్కులు కల్తీ వస్తువులను మార్కెట్లో నింపేస్తున్నారు.. ఆహార కల్తీని, నకిలీల తయారీని అరికట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు మొద్దు నిద్రలో ఉండటంతో కల్తీ కేటుగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారు..

**- నేటి దినపత్రిక సూర్య పలనాడు/ గుంటూరు ప్రతినిధి**

- నాణ్యత లేని, కల్తీ వస్తువులతో ఆహార పదార్థాల తయారీ
- వాడిన నూనెలతోనే ఫాస్ట్‌ఫుడ్.. హెటళ్లలోనూ ఆయిల్ పునర్వినియోగం
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో తనిఖీలు నిల్
- ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న అక్రమార్కులు
- మొద్దు నిద్రలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు

ఆహార పదార్థాల కల్తీ రోజురోజుకూ పెచ్చుమీరుతోంది. అక్రమార్కులు ఉప్పు, పప్పులు, బియ్యం, గోధుమలు, నూనెలు ఇలా అన్నీ కల్తీ చేస్తున్నారు. ఆహార పరిరక్షణ శాఖ సిబ్బంది కొరతతో కల్తీ సరుకులకు అడ్డుకట్టే లేకుండా పోతోంది. ప్రధానంగా వంట నూనెలు, పాలు, పెరుగు, నెయ్యి, అల్లం వెల్లుల్లి పేస్టు, మసాలాలు, టీ పౌడర్, ఐస్ క్రీమ్‌లను కల్తీ చేసి అమ్ముతున్నారు. హెటళ్లు, స్ట్రీట్ ఫుడ్ తయారీకి ఉపయోగించే నూనెలు, పిండి, మసాలాలు తదితర వస్తువులు చాలా మట్టుకు కల్తీవే. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందేందుకు చిరు వ్యాపారులు కల్తీ సరుకులను విరివిగా వాడుతుంటారు. స్థానికంగా ప్యాక్ చేసి అమ్మే కొన్ని వస్తువులు, పదార్థాలు ఎక్కడ, ఎవరు, ఎప్పుడు తయారు చేస్తున్నారో కూడా తెలియడం లేదు. కానీ మార్కెట్‌లో మాత్రం యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. వినియోగదారులెవరైనా ఫిర్యాదు చేస్తే తనిఖీ చేసి నమూనాలను టెస్ట్ కోసం ల్యాబ్‌కు పంపి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఆ తర్వాత ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు. ఈ మధ్య కాలంలో ప్రజలు బయట హెటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లలో తినేందుకు మక్కువ చూపుతుండడంతో ఇదే అదునుగా కొందరు వ్యాపారులు టేస్ట్‌గా చేస్తే చాలు.. వాడే వస్తువులు ఏవైతే నేం? అనే ధోరణితో కల్తీ వస్తువులను వాడుతున్నారు. చిన్నచిన్న హెటళ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బిర్యానీ పాయింట్లు, తోపుడు బండ్లపై తినుబండారాలు, మిక్చర్ పాయింట్లు తదితర చోట్ల కల్తీ వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ప్రధానంగా దాబా హెటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాసిరకం/కల్తీ వస్తువులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిని అరికట్టాల్సిన అధికారులు తనిఖీలు చేయడం లేదు. తనిఖీలు మిగతా 3వ పేజీలో



## నియంతల ఆలోచనా విధానాన్ని అమలు చేస్తున్న కేంద్రం

- కాంగ్రెస్ కేంద్ర మాజీ మంత్రి, చింతా మోహన్ విమర్శ
- ప్రతిపక్షాలను దెబ్బ కొట్టేందుకే 130 రాజ్యాంగ సవరణ
- రైతులకు ఇచ్చే గిట్టుబాటు ఏ మేరకు సరిపోతుంది?



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

మోడీ, అమిత్ షా ఇరువురు కలిసి తీసుకొచ్చిన, 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రతి ఒక్కరూ ఖండించాలని మాజీ కేంద్రమంత్రి సీనియర్ కాంగ్రెస్ నేత చింతా మోహన్ అన్నారు. శుక్రవారం గుంటూరులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలను సర్వనాశనం చేసే దానికి 130 వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం తీసుకొచ్చిందని విమర్శించారు. ఇది భారతదేశానికి మంచిది కాదు. ప్రతిపక్షాలను గౌరవించి, కలుపుకుని వెళ్లాల్సిన అధికార పార్టీ, ప్రతిపక్షాలను దెబ్బ కొట్టాలని కుట్రతో ఈ బిల్లును తెచ్చారన్నారు. కమ్యూనిస్టులు ప్రతిరోజూ ప్రజా సమస్యలపై ధర్నాలు చేస్తుంటారు. 30 రోజులు జైల్లో పెట్టితే, చట్టసభలకు ప్రాతినిత్యం కోల్పోవాలా? అని ఆయన ప్రశ్నించారు. దేశంలో పది మంది ముఖ్యమంత్రులపై కేసులున్నాయి. చంద్రబాబు నాయుడు పై కూడా 10 కిపైగా కేసులు ఉన్నాయి. ఎందుకు పెట్టారో నాకు తెలియదన్నారు. ఎన్నికల అఫిడవిట్లో ఈ విషయం ఉందన్నారు. నియంతలు ఆలోచించే ఆలోచనా విధానం కేంద్ర పెద్దల్లో ఉన్నట్లు తెలుస్తోందని చింతామోహన్ విమర్శించారు. అందుకే 130వ రాజ్యాంగ సవరణ చేశారుప్రతిపక్షాలను దెబ్బ కొట్టే, ఈ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా ఐఏఎస్ ఆఫీసర్ శ్రీలక్ష్మి పై వైసిపి వాళ్లు కించపరుస్తూ, వ్యక్తిగత విమర్శలు చేశారు. వైసీపీ నాయకులు శ్రీ లక్ష్మీపై చేసిన విమర్శలను ఆయన ఖండించారు. పండగ మిగతా 3వ పేజీలో

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

### ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టివేత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరులకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తెదేపా నేతల జంట హత్యల కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో వారిద్దరూ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. శుక్రవారం విచారణ చేపట్టిన హైకోర్టు.. వారి పిటిషన్‌ను కొట్టివేసింది. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం గుండ్లపాడుకు చెందిన తెదేపా నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి సోదరుల ప్రమేయం ఉందని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రత్యక్ష సాక్షి, మృతుల బంధువు తోట ఆంజనేయులు ఫిర్యాదు మేరకు నిందితులపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. ఏ1గా జవిశెట్టి శ్రీను ఎలియాస్ బొబ్బిలి, ఏ2గా తోట వెంకట్రామయ్య, ఏ3గా తోట గురవయ్య, ఏ4గా దొంగరి నాగరాజు, ఏ5గా తోట వెంకటేశ్వర్లు, ఏ6గా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఏ7గా పిన్నెల్లి వెంకట్రామిరెడ్డిలను పేర్కొన్నారు. జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావుల హత్యలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుల పాత్ర ఉందని, అందుకు ఆధారాలున్నాయని పోలీసుల తరఫున అడ్వొకేట్ జనరల్(ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ ఆగస్టు 21న హైకోర్టులో వాదనలు వినిపించారు. “హత్య వెనుక పిటిషనర్ల కుట్ర, ప్రోద్బలం ఉన్నాయి. నిందితులు ఓ రెస్టారెంట్‌లో సమావేశమై హత్యకు కుట్రపన్నారు. హత్యలో పాల్గొన్న వ్యక్తులతో పిన్నెల్లి సోదరులు మిగతా 3వ పేజీలో

# సెల్ఫోన్ సిగ్నల్స్ ద్వారా వ్యక్తిని కనుగొన్నారు



ఎస్సై తిరుపతి రావు

**మాచవరం, మేజర్ న్యూస్ :** సెల్ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన షేక్ పట్ల వీటి సైదా వయసు( 28 )సంవత్సరాలు అనే వ్యక్తి జూన్ 12వ తేదీన కనిపించడం లేదని సైదా తండ్రి షేక్ పట్ల వీటి చిన్న బుడే మాచవరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు కేసు నమోదు చేసుకున్న మాచవరం పోలీసులు సైదా ఆచూకీ కోసం తన యొక్క సెల్ ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా తెనాలిలో ఉన్నారని గుర్తించి వెంటనే అక్కడికి చేరుకొని సైదాని గుర్తించారు. శుక్రవారం పట్ల వీటి సైదాను మాచవరం ఎస్సై తిరుపతి రావు ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అప్పగించారు ఈ సందర్భంగా సైదా తల్లిదండ్రులు మాచవరం పోలీసులను అభినందించారు ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ వల్లే ఇతను ఇంటి నుంచి వెళ్లిపోయాడని తన కుమారుని క్షేమంగా తన వద్దకు చేర్చిన ఎస్సై తిరుపతరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దుర్గారావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పు యూనియన్ సభ్యులకు హెల్త్ కార్డులు అందజేత



**గుంటూరు నగర ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ ప్రెస్ యూనియన్ సభ్యులకు యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు లింగంగుంట్ల ప్రభుదాస్ ఆధ్వర్యంలో లలితా సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం అందించిన హెల్త్ కార్డులను వివిధ పత్రికల్లో పనిచేసే యూనియన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుదాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారాదులుగా పనిచేసే జర్నలిస్టులకు ఆరోగ్యం బాగా ఉండాలనే సంకల్పంతో లలితా సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ యాజమాన్యం ముందుకువచ్చి వివిధ పత్రికల్లో పనిచేసే అర్హులైన జనలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షల్లో యాభై శాతం రాయితీ కల్పిస్తూ హెల్త్ కార్డులను అందచేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. జర్నలిస్ట్ ల కోరికను మన్నించి కార్డులను జారీ చేసిన హాస్పిటల్ నిర్వాహకులైన రాఘవ శర్మ, విజయకు, సహకరించిన జెనరల్ మేనేజర్ సురేష్కు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో జర్నలిస్ట్ లు పూర్ణ, మ హేంద్ర, ప్రకాష్, నాగ ప్రసాద్, దీపక్, జె డి, రాఘవులు, సుభాని తదితరులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్థులకు బయో స్టాట్ కంపెనీ స్కాలర్షిప్లు




**దుర్గి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దుర్గి మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో బయో స్టాట్ కంపెనీ ఆధ్వర్యంలో పేద విద్యార్థులు, ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. పదో తరగతి చదువుతున్న పేద కుటుంబాలకు చెందిన 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 2,500 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. అలాగే చదువులో మెరుగైన ప్రతిభ కనబరిచిన టాపర్లను కూడా ప్రోత్సహిస్తూ స్కాలర్షిప్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వేణుగోపాల్ రెడ్డి, సేల్స్ ఆఫీసర్ పూర్ణ చంద్రరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించాలని సూచించారు. హెడ్ మాస్టారు, గ్రామ పెద్దలు కూడా పాల్గొని బయో స్టాట్ కంపెనీ చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

# స్పోర్ట్స్ డే సందర్భంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** ధ్యాన్ చంద్(1905, ఆగస్టు 29 – 1979, డిసెంబరు 3) ఒక సుప్రసిద్ధ భారతీయ హాకీ ఆటగాడు. హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు. గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడు. భారతదేశానికి హాకీలో స్వర్ణయుగంగా పరిగణించదగిన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టాడు. ఈ రోజు ధ్యాన్ చంద్ జయంతి స్పోర్ట్స్ డే సందర్భంగా చుట్టుగుంట లో ఫుట్బాల్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ మరియు గుంటూరు జిల్లా ఫుట్బాల్ అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారతదేశమునకు ఒలింపిక్స్ నందు హాకీ క్రీడలో బంగారు పతకాలను గెలుచుకొనివచ్చి, హాకీని జాతీయ క్రీడగా అభివృద్ధి చేసేందుకు విశేషంగా కృషి చేసిన వారిలో ముఖ్యులు మేజర్ ధ్యాన్చంద్. చందమామ (చాంద్) పండు వెన్నెల్లో హాకీని అమితమైన ఆసక్తితో, ప్రేమతో అడేవారు కావడంతో అతనిని ముద్దుగా మనం 'ధ్యాన్చంద్' అని పిలుస్తే ఆటలో హాకీస్టిక్తో ఆడే తీరుకు మంత్రముగ్ధులైన ప్రేక్షకులు 'హాకీ క్రీడా మాంత్రికుడి'గా అభివర్ణించడం వెనుక ధ్యాన్చంద్కు హాకి క్రీడపై గల విశేష ప్రతిభను తెలుపుతాయి. "మీ హాకీస్టిక్ దగ్గరే బాల్ వుంటుంది, మీరు క్రికెట్లో రన్స్ చేసినట్లుగా హాకీలో గోల్స్ వేస్తున్నారు". అని ఇంకొదరు, "మీరు మా దేశానికి వస్తే మంచి ఉద్యోగం హెూదా కల్పిస్తాం, మా దేశం తరుపున ఆడండి"




అని అడాల్ఫ్ హిట్లర్ సైతం పిలిచినప్పటికి "లేదు, నేను భారతీయున్ని, నేను నా దేశం తరుపున మాత్రమే ఆడుతానని" చెప్పి దేశభక్తిని చాటుకొన్న మహెూన్నత హాకీ క్రీడాకారుడి జీవిత చరిత్ర క్రీడా స్ఫూర్తిని పెంపొందించగలదని అన్నారు. అలాగే ఈ స్పోర్ట్స్ ప్రభుత్వం గాలికి వదిలేసింది అని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ గుంటూరు జిల్లా సెక్రటరీ దుర్గ మోహన్,సీనియర్ ప్లేయర్స్ కొల్లూరు హనుమంతరావు, ప్రసన్న మరియు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# పి.ఏ.ఎస్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం

**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** పెదనందిపాడు పి.ఎ.ఎస్ కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగు బాషా దినోత్సవం జరిపారు. శుక్రవారం సాయంత్రం కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు మరియు తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీర రాఘవయ్య మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ భారత దేశ హాకీ జట్టుకు అందించిన సేవలను కొనియాడినారు. మేజర్ ధ్యాన్ చంద్ తన 21 వ యేట భారత హాకీ జట్టుకు ఎంపిక అయినారు. వారి సారథ్యంలో స్వాతంత్ర్యానికి పూర్వమే 1928,1932,1936 ఒలంపిక్స్ లో భారత హాకీ జట్టు వరసగా మూడు సార్లు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు విద్యార్థులకు తెలిపారు. 1936 ఒలంపిక్స్ గేమ్స్ జర్మనీలోని బెర్లిన్ నిర్వహించబడ్డాయి. నాటి జర్మన్ నియంత ఎడాల్ఫ్ హిట్లర్ జర్మన్ హాకీ టీమ్ తప్పక గోల్డ్ మెడల్ సాధించాలని ఆదేశించడం జరిగినది, కానీ మేజర్ ధ్యాన్ చంద్ నాయకత్వంలో భారత హాకీ జట్టు 8–1 గోల్స్ తో చిత్తుగా ఓడించడంతో, ఒకింత అసహనానికి గురైన హిట్లర్ 1946 ఒలంపిక్స్ లోనైనా జర్మన్ హాకీ జట్టును అగ్రస్థానంలో నిలబెట్టడానికి ధ్యాన్ చంద్ కు జర్మన్ పౌరసత్వం తో పాటు కావలసినంత డబ్బు ఇస్తానని జర్మన్ హాకీ జట్టుకు నాకయత్వం వహించవలసినదిగా ఆహ్వానించినారు కానీ ధ్యాన్ చంద్ వారి ఆహ్వానాన్ని తిరస్కరించి



భారత్ జట్టులోనే కొనసాగిన గొప్ప క్రీడాకారుడని చెప్పార. క్రీడల ఫిట్నెస్ పెరుగుతుంది అని, అలాగే క్రీడల వలన విద్యార్థులలో ఐక్యతా భావం పెంపొందుతుందని తెలియజేశారు. తదనంతరం ఫీజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ తరుపున ఫీజికల్ డైరెక్టర్ డా. పాతూరి శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో ఆటలపోటీలను నిర్వహించారు. తెలుగు భాషా కోవిదుడు శ్రీ గిడుగు రామ్మూర్తి గారి 162వ జయంతి సందర్భముగా కళాశాల తెలుగు డిపార్ట్మెంట్ తరుపున శాఖాధిపతి శ్రీ అందే గోపీ కృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో పాల్గొన్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ తెలుగు భాషను రెండు తెలుగు రాష్ట్రాలలో విస్తృతంగా వ్యాప్తి చేయాలని విద్యార్థిని విద్యార్థులకు ప్రాథమిక విద్య తెలుగు మీడియంలో అందించాలని తెలియజేస్తూ, సుమారు 501 సంవత్సరాల క్రితమే విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన శ్రీ కృష్ణ దేవరాయలు గారు తెలుగు భాషను దేశ భాషలందు తెలుగు లెస్స అని కీర్తించి, రాయల వారి ఆస్థానంలో అష్టదిగ్గజ కవులు ద్వారా తెలుగు భాషా వ్యాప్తికి తోడ్పడ్డారని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమములో విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలేషియా యూనివర్సిటీలో మలినేని విద్యార్థినిల ప్రతిభ



**ప్రత్తిపాడు: మేజర్ న్యూస్ :** మలేసియాలోని యూనివర్సిటీ కేబంగసాన్ మలేషియా (యు కె ఎమ్ యూనివర్సిటీ) లో మలినేని లక్ష్మయ్య మహిళల ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్), ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈ సీ ఈ) విభాగానికి చెందిన విద్యార్థినులు దేవిరెడ్డి నాగ జ్యోతి , దావులూరి హరికా చౌదరి , అళ్ళు శివపార్వతి జరిగిన IEEE YESIST12-2025 (Innovation Challenge Track - Direct Entry) లో పాల్గొని తమ సృజనాత్మక ఆవిష్కరణను విజయవంతంగా ప్రదర్శించిన్నట్లు కళాశాల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు తెలిపారు. శుక్రవారం కళాశాల ఛైర్మన్ డా. మలినేని . పెరుమాళ్లు మాట్లాడుతూ, మన విద్యార్థినులు కళాశాలలో రెండవ సంవత్సరం నుంచే హాకథాన్లు, ఇన్నోవేషన్ ప్రోగ్రామ్లలో చురుకుగా పాల్గొంటున్నారని. ఆ అనుభవం, ఎక్స్పోజర్ వల్లే వారు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనబరుస్తున్నారు. ఇది కళాశాలకు గర్వకారణం" అని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ డా. కె. వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ, ఇలాంటి అవకాశాలు విద్యార్థులకు గ్లోబల్ ఎక్స్పోజర్ కల్పిస్తాయి. ఇది వారి కెరీర్ అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది" అని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. జెట్టి అప్పారావు గారు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను పెంపొందించడానికి మేము ఎల్లప్పుడూ విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. అంతర్జాతీయ వేదికలలో పోటీ చేయగల సామర్థ్యం కలిగించడం మా లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం అధిపతి డా. డి. విజయ సారధి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా మండపాల్లో గణనాధుడు విశేష పూజలు

**ప్రత్తిపాడు : మేజర్ న్యూస్ :**

**77,77,777 రూపాయలతో అలంకరణ :**



నాగులపాడు లోని కోదండ రామ ఆలయం ఆవరణలో శ్రీ రామా యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గనాధుడిని 15 వ వార్షికోత్సవ సందర్భంగా 77 లక్షల 77 వేల 777 రూపాయలతో అలంకరించారు. నగదుతో అలంకరించిన గణనాధుడుని మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రజలు వచ్చి దర్శించుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**గణేష్ యూత్ ఆధ్వర్యంలో :**



పెదనందిపాడు గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి భక్తులు విశేష పూజలు చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు ఎమ్ సుకేష్, డి పవన్, కె దామోదర్,కె. సత్యనారాయణ,పి. లోహిత్,టి. సామ్రాట్,కె. యశ్వంత్ భక్తులుపాల్గొన్నారు.

వరగానిలో వరగాని గ్రామంలోని అంకమ్మ తల్లి దేవస్థానం ఆవరణంలో అంకమ్మ తల్లి గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద అంకమ్మ తల్లి గణేష్ యూత్ వారి ఆధ్వర్యంలో 22వ వార్షికోత్సవం సందర్భంగా ఈరోజు అంకమ్మ తల్లి కోలాటం సంఘం కోలాటం కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# అనారోగ్యంతో ఎవరూ బాధపడకూడదు

- సీఎంఆర్ఎఫ్ తో ప్రతి గుండెకు ధైర్యమిస్తున్నాం
- ఇప్పటికే రూ.5 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించాం
- రూ.49 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఏ ఇంటా అనారోగ్యంతో కన్నీళ్లు రాకూడదని, అందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శుక్రవారం రూ.49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నేత దాసరి రాజామాస్టర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ.5 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామని వెల్లడించారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ తాను అందుబాటులో ఉంటానని, ప్రజల కోసం ప్రతి నిత్యం పని చేస్తానని స్పష్టం చేశారు. గుంటూరు నగరంలోని జీజీహెచ్ లో అధునాతన వైద్య సదుపాయాలతో కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో పేదలు ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స తీసుకుంటే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేయడానికి కూడా అప్పటి ప్రభుత్వానికి మనసు రాలేదని విమర్శించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను అప్పటి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంటికి పెద్ద కొడుకులా సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని తెలిపారు.

# ఘనంగా మాతృభాషా జాతీయ క్రీడా దినోత్సవాలు



**పెద్దకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యవహార భాషోద్యమంలో కీలక పాత్ర పోషించిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని మాతృభాషా దినోత్సవంగా జరిపారు. వ్యావహారిక భాషలో బోధన కోసం ప్రచారం చేసి, తెలుగు అనే మాస పత్రికను ప్రారంభించి తెలుగు భాషకు గిడుగు చేసిన సేవలు చిరస్మరణీయం అని, మాతృభాష తల్లితో సమానమని, మనం తల్లిని ఎంత గౌరవము ఇస్తామో, మన మాతృభాషని కూడా అంతే గౌరవించాలి అని వక్తలు అన్నారు. అదే విధంగా హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా నిర్వహించారు.హాకీ క్రీడలో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుడిగా గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచి,భారతదేశానికి హాకీలో స్వర్ణయుగంగా పరిగణించదగిన 1928,1932,1936 ఒలంపిక్ క్రీడల్లో వరుసగా బంగారు పతకాలు సాధించి పెట్టిన ఘనత ధ్యానచంద్‌ది ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాసరెడ్డి,ఎస్.ఎంసి చైర్ పర్సన్ బి.చంద్ర కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## "తెలుగు తేజం" పురస్కారానికి ఎంపికైన శ్రీనివాసరెడ్డి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పెద కూరపాడు మండలం 75 త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డికి "తెలుగు తేజం" పురస్కారంను ఇస్తున్నట్లు అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ శ్రీశ్రీకళావేదిక వారు ప్రకటించారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా, ప్రధానో పాధ్యాయులుగా, వ్యాస కర్తగా, కవిగా సాహిత్య రంగానికి చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాన్ని శ్రీనివాస రెడ్డికి ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.గిడుగు రామమూర్తి పంతులు జయంతి-తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 31వ తేదీన పల్నాడు జిల్లా, నరసరావుపేటలో అంగ రంగ వైభవంగా నిర్వహించనున్న సాహిత్య మహోత్సవంలో వివిధ రంగాల్లోని ప్రముఎలె పాల్గొని ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. ఈ పురస్కారానికి ఎంపికైన శ్రీనివాస రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ప్రధానోపా ధ్యాయు లు సంఘ గుంటూరు, పల్నాడు జిల్లా అధ్యక్షులు తిరుమ లేష్, గోవింద రాజులు, ప్రముఖ విద్యావేత్త బి.శివరామయ్య, పల్నాడు జిల్లా ఫ్యాప్టో కో చైర్మన్ టి.చంద్రయ్య, ఎస్.ఎంసి చైర్ పర్సన్ బి.చంద్ర కుమారి, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# భక్తిశ్రద్ధలతో లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** బలుసుపాడు గ్రామంలో వేంచేసి ఉన్న లక్ష్మీ గణపతి ఆలయం 2004 లో ప్రతిష్టించారని ఆలయ అర్చకులు నుదురుపాటి శర్మ తెలిపారు.ప్రతిష్ట అనంతరం 22 సంవత్సరాలుగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి నిర్వహిస్తున్నామని తెలిపారు. వినాయక చవితి మహోత్సవాలను ఐదు రోజులుగా పాంచానిక దీక్షతో నిర్వహించుకుంటూ భక్తులు కోర్కెలు తీర్చే దైవంగా కొలవబడుతూ లక్ష్మీ గణపతి స్వామి కొలవబడుతున్నారు అన్నారు.వినాయక చవితి సందర్భంగా మూడోరోజు శుక్రవారం లక్ష్మీ గణపతి స్వామి వారిగా అలంకరణ చేసి హెూమాదులు కార్యక్రమాలు నిర్వహించుకొని అన్నదాన మహోత్సవం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు అన్నారు. గ్రామస్తులు భక్తులందరూ విచ్చేసి ఆ స్వామివారి దర్శనం చేసుకొని అన్నదాన మహోత్సవాన్ని ఆ అన్నదానాన్ని అన్నప్రసాదాన్ని స్వీకరించారన్నారు. ఆ స్వామివారి దయతో గ్రామస్తులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చు హనుమంతరావు, ఎల్ఐసి హనుమంతరావు మారెళ్ళ కోటేశ్వరరావు, అంబటి వెంకట నరసింహారావు,గుండా గమ్మల సాంబశివరావు, మందపల్లి సుబ్బారావు ఏపూరి శివయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నియంతల ఆలోచన విధానాన్ని అమలు చేస్తున్న కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

పూట, ఒక మహిళ చీర కట్టుకుంటే దానిపై కూడా విమర్శలు చేయడం బాధాకరం అన్నారురాజశేఖర్ రెడ్డి ఎక్కడ సంతకాలు పెట్టమంటే, అక్కడ సంతకాలు పెట్టి, శ్రీలక్ష్మి జైలుకు పోయారన్నారు. వైయస్సార్ మాటలు విని, సంతకాలు పెట్టి, తన ఐఏఎస్ కెరీర్ ను శ్రీలక్ష్మిపోగొట్టుకుందన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర రాక, కష్టాలు, నష్టాలు పడుతున్నా. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవటం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం రూ.7 ఇచ్చింది. అది ఏ మూలకు సరిపోతుంది? అని ఆయన ప్రశ్నించారు. సినిమా ప్రొడ్యూసర్లకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు?? రైతులు పండించే పంటలకు ఎంత గిట్టుబాటు ధర ఇచ్చారు?? ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలని చింతా మోహన్ నిలదీశారు. హంద్రీ- నీవా తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకుంటున్నారు. గుజరాత్ లో ఎంత? ఏపీలో ఎంత? తెలంగాణలో ఎంత? తమిళనాడులో ఎంత? కర్ణాటకలో ఎంత? రుణమాఫీ చేశారు దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రూ వందల కోట్ల పైబడిన ఎన్ పి ఏ రుణమాఫీలో మతలబు దాగి ఉంది. లక్ష కోట్లు అవినీతి దాగి ఉందన్నారు. రష్యా చమురు దిగుమతులు, బ్యాంకు రుణాలు మాఫీ పై కేంద్రం ప్రకటన చేయాలని చింతామోహన్ డిమాండ్ చేశారు.

## నందమూరి హరికృష్ణకు మన్నవ ఘన నివాళి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ జే కే సి నగర్ మొదటి లైన్ లోని తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... టిడిపి పోలింగ్ బ్యూరో సభ్యులుగా, ఎమ్మెల్యేగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు ఎన్నో విశేష సేవలందించారని అన్నారు. సినీరంగంలోనూ తనదైన నటనతో అల్లరించారు, అలాగే రాజకీయ రంగాలకు ఆయన చేసిన సేవలను మన్నవ మోహనకృష్ణ గుర్తు చేశారు.

# కల్తీమయం..!

(మొదటి పేజీ తరువాయి)

చేసినా తీసుకునే చర్యలు శూన్యమే.!

**వాడిన నూనెలే మళ్లీ వాడకం..**

పేరున్న హెూటళ్లు మొదలు స్ట్రీట్‌ఫుడ్ తయారీదారుల వరకూ ఒకసారి వాడిన నూనెను తిరిగి వాడకూడదనే నిబంధనలున్నా రోజుల తరబడి ఇంకిపోయేదాకా అవే నూనెలు వాడుతున్నారు. అడుగున మడ్డి కట్టిన చికెన్ ను నూనెలోనే వేయించడం, కూరలు, చెట్నీ, సాంబార్లకు వాడుతున్నారు. పాల ఉత్పత్తులు, బ్రెడ్ వంటి వస్తువులు వారం రోజులు కూడా నిల్వ ఉండవు. తయారైన రోజు నుంచి వారంలోపే వాడేయాలి. అలాంటిది కొన్ని నాన్ బ్రాండెడ్ వస్తువులపై తయారీ తేదీ వేయకుండానే విక్రయిస్తున్నారు. బేకరీల్లో పఫ్‌లు, బిస్కెట్లు, స్వీట్లు నాణ్యతలేనివి అమ్ముతున్నారు.

**బ్రాండెడ్ పేర్లతో నకిలీ వస్తువుల తయారీ..**

బ్రాండెడ్ పేర్లతో కల్తీ/నకిలీ వస్తువులను తయారీ చేసి అమ్ముతున్నారు. కొద్దితేడాను పాటిస్తూ బ్రాండ్ల పేర్లను పోలి ఉండేలా ఒక అక్షరాన్ని చేర్చి మార్కెట్లో విక్రయిస్తున్నారు. రద్దీ ప్రాంతాలైన బస్టాండ్‌లు, మారుమూల ప్రాంతాల్లో వీటిని విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ ఆహార పదార్థాల తయారీపైనా కల్తీ నియంత్రణ అధికారులు దృష్టిపెట్టాల్సి ఉంది. వంటనూనె, బిస్కెట్లు, మినరల్ వాటర్ బాటిళ్లు, చిప్స్, కుర్కురే లాంటి వస్తువుల నకిలీలను బ్రాండెడ్ ప్యాక్ పోలి ఉండేలా డిజైన్ చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారు. నాసిరకం తినుబండారాలతో పిల్లల అనారోగ్యానికి గురవుతున్నారు. నకిలీ వస్తువుల అమ్మకాల్లో దుకాణ దారులకు మార్జిన్ ఎక్కువ ఉండటంతో వాటినే అంటగడుతున్నారు. లాభమే లక్ష్యంగా ప్రజారోగ్యాన్ని పాడుచేస్తున్నారు.

**దాడులు నిల్.. మాముళ్ళు ఫుల్**

కల్తీ దందా కేంద్రాలపై అధికారులు దాడులు చేసి కేసుల నమోదు, జరినామాలు వేసిన సందర్భాలు గోరంతే. కల్తీ వస్తువుల తయారీ కంపెనీలపై, అలాగే వాటితో ఆహారాన్ని తయారు చేసి సర్వ్ చేస్తున్న హెూటళ్లు, రెస్టారెంట్లపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు.! దాడుల సమయాల్లో కేసులు నమోదైనా.. సంబంధిత అధికారులకు కొంత మామూళ్లు ముట్టజెప్పి దందా తిరిగి కొనసాగిస్తున్నారు. కఠిన చర్యలు తీసుకుంటే తప్ప కల్తీ ఫుడ్ దందాను అరికట్టలేని పరిస్థితి పల్నాడు, గుంటూరు జిల్లాల్లో ఉంది.

## పిన్నెల్లి సోదరులకు హైకోర్టులో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

ఫోన్‌లో మాట్లాడుతుంటారు. ఇందుకు సాంకేతిక, ఫోన్‌కాల్ రికార్డు ఆధారాలున్నాయి. సర్పంచ్ పదవికి పోటీచేస్తే తాము మద్దతిస్తామని మొదటి నిందితుడికి పిటిషనర్లు హామీ ఇచ్చారు. వాస్తవాలను వెలికితీయాలంటే వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(ఏ6), ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి(ఏ7)ని కస్టడీలోకి తీసుకొని విచారించాలి. వారు ఆర్థికంగా, రాజకీయంగా బలవంతులు. బెయిలిస్తే దర్యాప్తును ప్రభావితం చేస్తారు. వారి ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయాలి" అని కోరారు. ఆగస్టు 21న జరిగిన విచారణలో ఇరువైపుల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెణుతురుమల్లి గోపాలకృష్ణారావు ప్రకటించారు. తాజాగా పిన్నెల్లి సోదరుల ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# మాజీ మంత్రి హరికృష్ణకు ఘన నివాళులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ తనయుడు, మాజీ మంత్రి నందమూరి హరికృష్ణ వర్ధంతిని శుక్రవారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులుగా, రాజ్యసభ సభ్యులుగా ప్రజలకు, పార్టీకి నందమూరి హరికృష్ణ అందించిన సేవలు చిరస్మరణీయమని తెలుగువాడి కీర్తిని చాటి చెప్పడంలో చైతన్యరథ సారధిగా నిలిచారన్నారు. సినీ నటుడిగా, రాజకీయ నాయకుడిగా తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా హరికృష్ణ నిలిచారని అన్నారు. భౌతికంగా ఆయన మనతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలు మన మదిలో చెరగని ముద్ర వేశాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పళ్ళబోతుల శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్ధసారథి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గాదె పిచ్చిరెడ్డి, గుత్తికొండ ధనుంజయరావు, అబ్దుల్ మజీద్, కొదమల సైమన్, భైరబోయిన శ్రీనివాసరావు, మాజేటి గోపాల కృష్ణ శ్రేష్టి, ఎండీ ఇబ్రహీం, మన్యం రమేష్, జంజనం సుబ్బారావు, వాకా మాధవరావు, పేరం ఏడుకొండలు, షేక్ సుభాని, షేక్ హుస్సేన్, వింజమూరి చంద్రశేఖర్, జొన్నాదుల బాలకృష్ణ, ఆలేటి బాలకృష్ణ, యలమంచిలి పద్మజ, వెలగపాటి విలియం,గోసాల రాఘవ, యుద్ధం అప్పారావు, కౌతరపు శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, చెన్నారావు, మస్తాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

**– జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు**





**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** ప్రాపర్టీ నేరాల నియంత్రణకు కృషి చేయాలి. దీర్ఘకాలిక పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించండి పెండింగ్ కేసులను తగ్గించాలని, దొంగతనం కేసులలో కోల్పోయిన ప్రాపర్టీ రికవరీ పై దృష్టి సారించాలి. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు మరింత చేరువ కావాలి అని తెలిపారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన పిటిషన్ లను త్వరితగతిన విచారించి పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, సిబ్బంది పనితీరును,మొత్తం రికార్డులను ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్,కేసు డైరీలను, రిజిస్టర్ లను పరిశీలించారు గ్రామ/వార్డు సచివాలయాల పోలీసుల సహకారంతో మహిళలపై జరుగుతున్న నేరాల అరికట్టడంపై దృష్టి పెట్టి, వాటిని అరికట్టాలని తెలిపారు. అంతే కాకుండా సైబర్ నేరాలు,ముఖ్యంగా లోన్ యాప్‌ల మోసాలు, ఫోక్సో నేరాలపై విస్తృతంగా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా ఆదేశించినారు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది యొక్క యోగక్షేమాల విషయంలో ఎటువంటి సమస్య ఉన్నా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందే వ్యవస్థకు వెన్నెముక అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రూరల్ సి.ఐ బి. సుబ్బ నాయుడు , నాదెండ్ల పోలీస్ స్టేషన్ యస్.ఐ పుల్లారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ మత్తుపదార్థులపై అవగాహన సదస్సు





**వినుకొండ మేజర్ న్యూస్:** మేఫ్మాలో హెచ్ఐవి /ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహనా కార్యక్రమము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహన కార్యక్రమం వినుకొండ మేఫ్మా ఆఫీస్ నందు ఈ రోజు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి సి యం .యం ఉమార్, సి .ఒ కృష్ణారెడ్డి, సి.ఒ స్రవంతి మరియు ఉల్లాస్ అక్షర ఆంధ్ర సిబ్బంది మరియు మేఫ్మా ఆర్ పి లు , కమ్యూ నిటీ హెల్త్ సెంటర్ ఐసిటిసి యల్ .టి చిలక రోజా పాల్గొనటం జరిగింది. సి .యం .యం . ఉమార్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం చట్ట రిత్య నేరమని తెలియ జేసారు, యల్ .టి .రోజా మాట్లాడు తూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం, హెచ్ఐవి పై పోరాటంలో యువత పాత్ర చాల ముఖ్యమని, యవ్వన దశలో ఉన్న యువత సరియైన లక్ష్యంతో తమ జీవితంలో విజయం సాధించాలని ఆర్ .పి లను కోరారు. హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఒఆర్డబ్ల్యులు ఆశ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు 2 నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు. హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి కోరారు. జయ హెచ్ఐవి/ఎయిడ్స్ పై మూఢ నమ్మకాలు, అపోహలు గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు నిర్మూలించవచ్చని చెప్పటం జరిగింది. పిఈ లు రేహంత ,జక్రయ్య ,రమేష్ ,విజయ పాల్గొన్నారు

# యన్టీఆర్ రైతు బజారులో పనిచేయని సిసీ కెమెరాలు

**– మాయమవుతున్న ద్విచక్ర వాహనాలు**



**పాత గుంటూరు మేజర్ న్యూస్ :** ఎంతో కాలంగా పనిచేస్తున్న సీసీ కెమెరాల వైర్లు పాడైపోవడంతో కెమెరాలు ఒక్కసారిగా పనిచేయడం ఆగి పోయాయి. నిత్యం నిఘా నీడలో ఉండే రైతు బజార్లో ఉండే షాపులు, సైకిల్ స్టాండ్ను ఎస్టేట్ అధికారి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి చోరీలు, ఘర్షణలు జరుగకుండా అన్ని చర్యలూ తీసుకుంటూ ఉండేవారు. అయితే గత కొద్ది రోజులుగా రైతు బజారులో సీసీ కెమెరాలు పని చేయడం లేదనే విషయం తెలుసుకున్న చోరులు దొంగ తనాలకు తెగబడ్డారు. ఇటీవల కాలంలో కూరగాయలు కొనుగోలు చేసేందుకు రైతు బజార్కు వచ్చిన కొనుగోలుదారులు తమ ద్విచక్ర వాహనాలును స్టాండ్లో పార్కింగ్ చేసి మార్కెట్ లోపలికి వెళ్లి వచ్చే సరికి తమ వాహనాలు కనిపించక పోవడంతో చుట్టుప్రక్కల వెదికి చివరకు మార్కెట్‌లోని ఎస్టేట్ అధికారి కార్యాలయం లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిద్దాం అనుకొని వెళితే సీసీ కెమెరాలు పనిచేయడంలేదనే విషయం చెప్పేసరికి బాధితులు పోలీసులను ఆశ్రయించి తమ గోడును వెళ్ళబుచ్చుకున్నారు. ఇదే విధంగా రైతు బజార్‌కు వచ్చిన కొనుగోలుదారుల వాహనాలు ఇప్పటి వరకు మూడు దొంగతనానికి గురి అయ్యాయని బాధితులు లేబదిబో అంటూ పోలీసులను ఆశ్రఇస్తున్నారు. సైకిల్ స్టాండ్ ఎవరికైకేటాఇంచక పోవడంతో వాహనాల పర్యవేక్షణ కొరవడి దొంగతనాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా మేల్కొని దొంగతనాలను నిరోదించేందుకు సైకిల్ స్టాండ్లో సిబ్బందిని ఏర్పాటు చేస్తే కొంత వరకైనా నేరాలను అరికట్టావచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. సీసీ కెమెరాల పునరుద్ధరణకు రూ. 16 లక్షలు మంజూరు ఎన్టీర్ రైతు బజారో పని చేయని సీసీ కెమెరాలను పునరుద్ధరించేందుకు కమీషనర్ రూ. 16 లక్షలను మంజూరు చేసినట్టు రైతు బజార్ ఎస్టేట్ అధికారిణి స్వప్న స్పష్టం చేశారు. సీసీ కెమెరాల మరమ్మతులను త్వరలో పూర్తి చేసి పునరుద్ధిస్తామని ఆమె తెలిపారు. రైతు బజారులో వాహనాలు చోరీకి గురైన విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. భవిష్యత్తులో మరలా ఇటువంటి సంఘటనలు జరుగ కుండా వీలైనంత త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి సైకిల్ స్టాండ్లో సిబ్బంది ని ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులతో చర్చించి అన్ని చర్యలు తీసుకుంటామని స్వప్న భరోసా ఇచ్చారు.

# అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ పోటీలకు విజ్ఞాన్ నిరుల విద్యార్థినులు



**నేటి దినపత్రిక సూర్య, పల్నాడు/ గుంటూరు ప్రతినిధి :** భవిష్యత్ సాంకేతికతలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ముందంజలో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు "అమరావతి క్వాంటమ్ వ్యాలీ"ని ప్రారంభించారు. ఈ క్రమంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు APSCHE సంయుక్తంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్-2025 (APQH-2025)ను నిర్వహిస్తున్నాయి. దీనిలో భాగంగా, జేఎన్టీయూకే విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గుంటూరులోని విజ్ఞాన్ నిరుల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్ పోటీలు నిర్వహించారు. మొత్తం 30 మంది విద్యార్థినులు వివిధ విభాగాల నుండి చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ హ్యాకథాన్‌లు విద్యార్థినుల తార్కిక ఆలోచన, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా మలచుకునే సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ధైర్యంగా సృజనాత్మక సవాళ్లను స్వీకరించాలని ప్రోత్సహించారు. డీన్ ఆర్ & డి డాక్టర్ వి. లక్ష్మణ్ నారాయణ కూడా ప్రసంగించి పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహాన్ని అభినందించారు. ఈ హ్యాకథాన్లో నెట్‌వర్క్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి ఆధునిక రంగాలకు సంబంధించిన సమస్యలు ఇవ్వబడ్డాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బృందాలు రాష్ట్రస్థాయి APQH -2025 పోటీలకు పంపించనున్నారు.

ఈ సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక విజేతలతో పాటు ఎంపికైన బృందాలను అభినందించి, రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో విజయం సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని SPOC డాక్టర్ సత్య సందీప్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్స్, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు మరియు స్టూడెంట్ కోఆర్డినేటర్లతో కలిసి విజయవంతంగా నిర్వహించారు.

# ఎం ఏ ఎం కళాశాలలో ఘనంగా స్పోర్ట్స్ డే వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**

స్థానిక కేశానుపల్లి ఎం ఏ ఎం కళాశాలలో స్పోర్ట్స్ డే ని ఘనంగా నిర్వహించారు దీనిలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి ఎంఎం కళాశాలల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు మరియు డైరెక్టర్ దరువూరి శ్రావ్యపృథ్వీ రాజు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము, ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ఆయన స్టూడెంట్స్ ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.



కళాశాల డైరెక్టర్ శ్రావ్యపృథ్వీరాజు మాట్లాడుతూ స్టూడెంట్స్ అందరూ కూడా స్మార్ట్ ఫోన్స్ లో గేమ్స్ కాకుండా ఫీజికల్ గేమ్స్ ఆడాలని సూచించారు. అంతేకాకుండా పిల్లలకి చదువుతో పాటుగా ఈ గేమ్స్ లో కూడా ప్రవీణ్యం సంపాదించుకున్నప్పుడే ఆల్ రౌండ్ డెవలప్మెంట్ అనేది పిల్లలుకు కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యమ్ ప్రసాద్ రావు డాక్టర్ రవితేజ బండ్ల మరియు డాక్టర్ సాధనేని రామారావు తదితరులు పాల్గొన్నారు...

# తెలుగును విస్మరిస్తే మాతృత్వాన్ని మరిచినట్టే !





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) లైబ్రరీ సెల్, మంగళగిరి సాహితీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించారు. “నాకు నచ్చిన తెలుగు సాహితీవేత్త” అనే అంశంపై విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు ప్రముఖ తెలుగు సాహితీవేత్తల జీవిత విశేషాలు, సాహిత్య కృషి, రచనల ప్రేరణాత్మకతను చర్చించారు. ముగింపు వేడుకలో మంగళగిరి సాహితీ కళావేదిక కన్వీనర్ గుత్తికొండ ధనుంజయరావు, మానవతా వేదిక కన్వీనర్ గోలి మధు విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అదేవిధంగా ప్రజా గాయకుడు కంచర్ల కాశయ్య, మానవ వికాస మండలి అధ్యక్షులు రేఖా కృష్ణార్జునరావు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ... మనం ఎంత ఎత్తు ఎదిగినా తెలుగును మర్చిపోతే మాతృత్వాన్ని మర్చిపోయినట్టేనని అన్నారు. “తెలుగు భాషపై నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థుల ఆసక్తికి ఈ కార్యక్రమం అద్దం పడుతుంది” అన్నారు. గోలి మధు మాట్లాడుతూ, “నిర్మల విద్యార్థులు ఆదికవి నన్నయ్య నుండి శ్రీశ్రీ వరకు తెలుగు సాహిత్య వారసత్వాన్ని తమ వ్యాసాలలో ప్రస్తావించడం తెలుగు ఉనికికి గర్వకారణం” అని అభిప్రాయపడ్డారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా డాక్టర్ లక్ష్మయ్య, రత్న మంజుల, ప్రశాంతి వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ బి.పాముల రెడ్డి మంగళగిరి సాహితీ కళా వేదికకు ధన్యవాదాలు తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తమ కళాశాలలో నిర్వహించినందున గుత్తికొండ ధనుంజయరావును జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రేఖా నరేష్ బాబు, లైబ్రరీ సెల్ కోఆర్డినేటర్ షేక్ రేష్మ, విభాగాధిపతులు, అధ్యాపకులు, లైబ్రరీ సెల్ స్టూడెంట్ కోఆర్డినేటర్లు యు. భవ్య, సిహెచ్ శ్రావణ సంధ్య, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్ కోఆర్డినేటర్స్ సిహెచ్ నాగేశ్వరరావు , బి రవి తేజ, కె. రాజానందిని తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ మేరీస్ లో ధ్యాన్ చాంద్ పుట్టినరోజు వేడుకలు




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు బుడంపాడు సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో ధ్యాన్ చంద్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఫీజికల్ డైరెక్టర్ డి. శివన్నారాయణ మరియు షైక్ రషీద్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే ని ఘనంగా నిర్వహించటం జరిగింది. ప్రిన్సిపాల్, క్యాంపస్ ఇంచార్జి అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినులు ధ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. అనంతరం సెయింట్ మేరీస్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల మరియు సెయింట్ మేరీస్ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ ఫర్ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల, చేబ్రోలు పాలిటెక్నిక్ విద్యార్థినుల మధ్య కబడ్డీ, ఖో – ఖో, వాలీ బాల్, త్రో బాల్, ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, డిస్కస్ త్రో లలో పోటీలు నిర్వహించటం జరిగింది. కళాశాల చైర్మన్ డా. కేవీకే రావు క్రీడల్లో పోటీ చేసిన విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డా. డేవిడ్ సోలమన్ రాజు మాట్లాడుతూ క్రీడలు శారీరకంగా, మానసికంగా, సామాజికంగా మరియు విద్యాపరంగా ఎన్నో ప్రయోజనాలను అందిస్తాయి. అవి ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడతాయి, ఒత్తిడిని తగ్గిస్తాయి అని అన్నారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి. రాజేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థినులకు చదువుతో పాటు క్రీడల్లో కూడా సమ ప్రాధాన్యం ఇవ్వటం వల్ల గత సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పాలిటెక్నిక్ స్టేట్ బోర్డు నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్లో 20 మంది విద్యార్థినులు స్టేట్ లెవెల్ పోటీలకు సెలెక్ట్ అయ్యారు అని అన్నారు. క్యాంపస్ ఇంచార్జి జి. అశోక్ మాట్లాడుతూ క్రీడలు క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందిస్తాయి, మరియు విద్యలో రాణించడానికి అవసరమైన విశ్వాసాన్ని పెంచుతాయి అని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. టి. సత్యనారాయణ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులకు మెడల్స్ మరియు ట్రోఫీలు అందించారు.

# అంబేద్కర్ యువజన సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శిగా గోవా తోటి సన్నీ జాన్సన్ ఎన్నిక



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :** అంబేద్కర్ యువజన సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శిగా గోవాతోటి సన్నీ జాన్సన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జిల్లా కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. నా పై ఉంచిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా అందరి సహకారంతో జిల్లావ్యాప్తంగా సంఘాన్ని బలోపేతం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తానని, స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల వీరాస్వామి కి. ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దుగ్గిరాలలో గిడుగుకు ఘనంగా నివాళులు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ . శోభా దేవి మాట్లాడుతూ తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని, తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అనంతరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా. గ్యాన్ చందు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం . శోభా దేవి, పిడి లు బత్తుల వెంకటేశ్వరరావు , ఎం . ఆంతోనమ్మ ఉపాధ్యాయులు నాగేంద్రమణి ప్రసూనాంబ, విద్యార్థునులు పాల్గొన్నారు.



# పెదవడ్లపూడిలో అన్న ప్రసాద వితరణ



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వినాయక చవితి పండుగ సందర్భంగా మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి చైతన్య నగర్ లో బాల గణపతి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం వద్ద స్వామి వారి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం చైర్మన్ జవ్వాది మాట్లాడారు. చైతన్య నగర్లో బాల గణపతి యూత్ గత 33 సంవత్సరాల నుంచి చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ 12 సంవత్సరాల నుంచి ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కులమతాలకు అతీతంగా ఐక్యంగా పెదవడ్లపూడిలో గణపతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గం, రాష్ట్రంలోని ప్రజలు పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండే విధంగా ప్రజలకు స్వామి వారి దీవెనలు అనుగ్రహించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ సీనియర్ నాయకులు మాదల రమేష్, యూత్ ప్రతినిధులు ఓదూరు రత్తయ్య, కూర్రేటి ఏసుబాబు, కూసు ఆంజనేయులు, మాసిరెడ్డి ఏసుబాబు, కర్రీ సాంబశివరావు, ఓదూరు వెంకన్న, గంటా ప్రవీణ్ కుమార్, చంటి, చౌటపల్లి వెంకటేశ్వర్లు, నందికోల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లిలో హరికృష్ణకు తెలుగుదేశం నాయకుల ఘన నివాళులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు ,దివంగత నేత నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రజా వేదిక లో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, కూటమి నాయకులు హరికృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ కీర్తిశేషులు నందమూరి హరికృష్ణ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా, శాసనసభ్యునిగా, రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు, పార్టీకి ఎంతో సేవ చేశారని గుర్తు చేశారు. కార్యకర్తలను, ప్రజలను ఎంతో ఆత్మీయంగా పలకరించేవారని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ ,మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**

అనారోగ్యంతో బాధపడుతున్న దుగ్గిరాల గ్రామానికి చెందిన బెజ్జం వర్షిత కు మంత్రి నారా లోకేష్ సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎనిమిది లక్షరూపాయలు విలువైన లెటర్ అఫ్ క్రెడిట్ ఎల్ఓసి చెక్కును మంజూరు చేశారు. బాధితురాలు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు శుక్రవారం స్థానిక మండల నాయకులు చెక్కును అందజేశారు . మంజూరు కు కృషి చేసినందుకు మంత్రి నారా లోకేష్ కు వర్షిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు . చెక్కును అందజేసిన వారిలో కే. సం నేని శ్రీ అనిత, ఝాన్సీ రాణి ,కాకా బాబు, గద్దె వాసు ,జున్ను ఖాన్ ,నక్క చిరంజీవి ,నాయుడు బాబురావు తదితరులు ఉన్నారు.


# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణాల పంపిణీ




**మంగళగిరి, మేజర్ న్యూస్ :** నగరంలోని దేవస్థానం సెంటర్ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మంగళగిరి బ్రాంచ్‌లో దేశవ్యాప్తంగా జరుగుతున్న మెగా ఎమ్మెస్ఎంఈ క్రెడిట్ ఔట్రిచ్ కార్యక్రమంలో భాగంగా బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాతాదారులకు రుణాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ముంబై సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఏడీ శ్రీనివాస్ హాజరై రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించి 114 సంవత్సరాలు, మంగళగిరిలో బ్రాంచ్ ప్రారంభించి 14 సంవత్సరాలు అవుతుందన్నారు. బ్రాంచి ప్రారంభించిన 14 సంవత్సరాల్లో మంచి అభివృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. బ్రాంచ్ లో రూ. 1.50 కోట్ల రూపాయల రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఔట్రిచ్ ప్రోగ్రాంల వల్ల బ్యాంక్ గురించి ప్రజలకు తెలియజేయాలని కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు రీజినల్ హెడ్ పీ సతీష్, డీబీఎన్ గ్రూపు సంస్థల చైర్మన్ దేవతి భావనారాయణ, మంగళగిరి, కొల్లిపర, కుంచనపల్లి బ్రాంచ్ హెడ్ లు ఐ ప్రభు కిరణ్, వాసు నాయక్, ఏ నందగోపాల్, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ డైరెక్టర్ శిందే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ షాపుల సమస్యలను పరిష్కరించండి

**– జిల్లా మొబైల్ షాప్స్అధ్యక్షులు సెల్ బాబు**



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మొబైల్ షాప్స్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షుడు సెల్ బాబు, కార్యదర్శి జుబేర్, క్లాసిక్ జిలాని ఆదివారం ఎన్నికలలో ఎన్నికైన అనంతరం గుంటూరు తూర్పుఎమ్మెల్యే మొహమ్మద్ నజీర్ అహ్మద్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి మొబైల్ షాపుల టెక్నీషియన్లకు సబ్సిడీ లోన్లు, ఇళ్ల స్థలాలు వారి సమస్యలను పరిష్కరించే విధంగా ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సెల్ఫోన్ షాపుల వ్యక్తులకు లోన్లు, ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు నా వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుభాని, కొనకళ్ళ సత్యనారాయణ, నూర్, రహీం,ఇంతియాజ్, రషీద్, మార్కండేయులు, మల్లికార్జున్ రావు, మస్తాన్ వలి, సలాం, ఆజం, ఇమ్రాన్, చరణ్,తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కేటాయించాలని మార్క్ ఫెడ్ ఎండీకి వినతిపత్రం

**– డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబు నాయుడు**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులకు యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గుంటూరు జిల్లాకు అధిక మొత్తంలో యూరియా నిల్వలని కేటాయించి రైతుసోదరులకు అండగా నిలవాలని గుంటూరు జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు కోరారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ ఎండీ డా. మనజీర్ జిలాని సమూన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై మార్క్ ఫెడ్ ఎండీ సానుకూలంగా స్పందించి త్వరితగతిన గుంటూరు జిల్లా డీసీఎంఎస్ కు ఎరువులను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చినట్లు హరిబాబు నాయుడు తెలిపారు. హరిబాబు నాయుడు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో రైతులకు మేలు చేసేందుకు గుంటూరు జిల్లా డీసీఎంఎస్ సంస్థకు ఎక్కువ మొత్తంలో యూరియా, ఎరువులను పంపిణీ చేసేందుకు మన ప్రజా రాజధాని అమరావతి రూపశిల్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతరం కేంద్రప్రభుత్వం, ఉన్నతాధికారులతో చర్చిస్తూ రైతులకు అండగా ఉంటున్నందుకు గుంటూరు జిల్లా రైతు సోదరుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక కేసానుపల్లిలోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జాతీయ క్రీడా దినోత్సవము సందర్భముగా క్రీడల పోటీలు నిర్వహించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగ మల్లేశ్వర రావు తెలియచేశారు. జాతీయ క్రీడా దినోత్సవము హాకీ మాంత్రికుడు మేజర్ ద్యాన్ చంద్ జన్మ దినోత్సవము పురస్కరించుకొని ఈ జాతీయ క్రీడా దినోత్సవము జరుపుకుంటున్నామని కళాశాల చైర్మన్ షేక్ మీరావలి తెలియజేశారు. ఈ క్రీడల వల్ల విద్యార్థిని, విద్యార్థులకు మానసిక ఉల్లాసం మరియు స్నేహభావాలు పెరుగుతాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ తెలియజేశారు. మా కళాశాలలో ప్రతి సంవత్సరం జాతీయ క్రీడా దినోత్సవము సందర్భముగా విద్యార్థిని, విద్యార్థులకు వాలీబాల్, క్రికెట్, షటిల్, చదరంగం, క్యారమ్స్ మొదలగు క్రీడల మధ్య పోటీలు జరుగుతాయని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. జి నాగమల్లేశ్వర రావు చైర్మన్ షేక్ మీరావలి , సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను అందించడం జరిగింది అని క్రీడా విభాగాదిపతి హెచ్. గంగాధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఎవరూ బాధపడకూడదు

- సీఎంఆర్ఎఫ్ తో ప్రతి గుండెకు ధైర్యమిస్తున్నాం
- ఇప్పటికే రూ. 5 కోట్ల వరకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించాం
- పేదల ఆరోగ్య సంరక్షణే ప్రథమ ప్రాధాన్యం
- రూ. 49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఏ ఇంటా అనారోగ్యంతో కన్నీళ్లు రాకూడదని, అందుకే సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు అండగా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో శుక్రవారం రూ. 49 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను టీడీపీ నేత దాసరి రాజామాస్టర్ తో కలిసి ఎమ్మెల్యే నసీర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు సుమారు రూ. 5 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామని వెల్లడించారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఆరోగ్యాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ తాను అందుబాటులో ఉంటానని, ప్రజల కోసం ప్రతి నిత్యం పని చేస్తానని స్పష్టం చేశారు. గుంటూరు నగరంలోని జీజీహెచ్ లో అధునాతన వైద్య సదుపాయాలతో కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో అత్యవసర పరిస్థితుల్లో పేదలు ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స తీసుకుంటే సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నిధులు విడుదల చేయడానికి కూడా అప్పటి ప్రభుత్వానికి మనసు రాలేదని విమర్శించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను అప్పటి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఇంటికి పెద్ద కొడుకులా సీఎం చంద్రబాబు నాయుడు ఆదుకుంటున్నారని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం కావాలి





**వినుకొండ మేజర్ న్యూస్ :** అన్ని విభాగాల అధికారులకు చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఆదేశం నియోజకవర్గ వ్యాప్తంగా అర్జీలతో వచ్చే ప్రజల ప్రతిసమస్య పరిష్కారమే అధికారుల తొలి ప్రాధా న్యం కావాలని ఆదేశించారు చీఫ్‌విప్ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఎప్పుడైతే అది సాధిస్తామో... తమ వద్దకు వచ్చే ఫిర్యాదులు, అర్జీలు ఎప్పుడైతే సున్నాకు చేరుకుంటాయో అప్పుడే ప్రజాదర్బార్ కార్యక్రమాలకు నిజమైన సార్థకత అన్నారు. వినుకొండ పట్టణం కొత్తపేటలోని తన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు నేరుగా చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ప్రజల సమస్యలను శ్రద్ధగా విని వారికి అండగా ఉంటామని, పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయం, పోలీస్, తాగునీటి సహా వివిధ సమస్యలపై 41 అర్జీలు వచ్చాయి. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ నియోజకవర్గం అభివృద్ధి, స్థానిక, ప్రజా సమస్యలకే ఎల్లవేళల తన తొలి ప్రాధాన్యమన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎప్పుడైనా తన కార్యాలయానికి రావచ్చొని.. ఈ ప్రజాదర్బార్ ఒక వేదిక మాత్రమే అన్న ఆయన ప్రతీ రోజు, ప్రతీ క్షణం నేను ప్రజల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైతులు, వృద్ధులు, మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులు కాస్త ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు

## చెన్నాయపాలెం గణేష్ లడ్డూ 66 వేలు

**– మాచవరంలో గణేష్ లడ్డు 56వేలు**



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మాచవరం ఆర్యవైశ్య మండ పంలో ఆర్యవైశ్య చిన్నారులు గణేష్ లడ్డును 56 వేల రూపాయలకు పాట పాడి గెలు చుకున్నారు. కళ్యాణ్ మండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహా రావు అధ్యక్షతన నిర్వహించారు. చెన్నాయపాలెం గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ప్రత్యేకంగా పూజలు గ్రామ పురోహితులు జానపాటి సీతారామశర్మ నిర్వహించారు . గణేష్ లడ్డూ ప్రసాదంని గణేష్ కమిటీ సభ్యులు వేలం నిర్వహించారు. ఆ వేలంలో గణపతి దేవాలయం దగ్గర మోటపోతుల బాలగంగి రాజు దత్తునాయక్ 20 వేలు రేణుక అమ్మవారి గుడిదగ్గర జుజ్జురి గోకుల్ చౌదరి 20వేలు ఆంజనేయ స్వామి గుడిలో నిది సఫావత్తు చిన్ననాయక్ 26,000 వేలు వివిధ పాట దారులు చేజిక్కించుకున్నారు గ్రామ పెద్దలు బొగ్గవరపు ఆంజనేయులు రంగానాయక్ నరసింహ నాయక్ హనుమంతు నాక్ సోసైటి పర్సన్ కోటేశ్వరరావు నాయక్ గోవిందు నాయక్ భక్తులుకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కేంద్రీయ విద్యాలయం లో అంతర్జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండలం రామకృష్ణాపురంలోని కేంద్రీయ విద్యాలయంలో అంతర్జాతీయ స్పోర్ట్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆర్డీవో జి.వి. రమాకాంత్ రెడ్డి,కేంద్రీయ విద్యాలయ చైర్మన్ & తహశీల్దార్ కె.ఎస్. చక్రవర్తిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు స్పోర్ట్స్ విద్యార్థుల గౌరవ వందనములను స్వీకరించారు. కార్యక్రమంలో ముందుగా ఆర్డీవో, తహశీల్దార్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బ్యాడ్జీలను బహుకరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు గురించి వివరించారు. ఈకార్యక్రమం లో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ గుప్త ,విద్యాలయ పిఈటీ ,విద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, సత్తెనపల్లి మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.



# హై స్కూల్లో జాతీయ క్రీడా దినోత్సవం

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం నరసరావుపేటలోని ఎస్బిఆర్ ఎంపిఎల్ స్కూల్‌లో విస్తృత వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, విద్యార్థులకు క్రీడల ప్రాముఖ్యతపై వివరణాత్మకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక, అకడమిక్ అభివృద్ధికి ఎలా దోహదపడతాయో వివరించారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ప్రసంగంలో క్రీడలు విద్యార్థులకు అందించే ప్రయోజనాలను హైలైట్ చేశారు. "క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, మానసిక ఆరోగ్యం, అకడమిక్ ప్రదర్శన మరియు సామాజిక నైపుణ్యాలను కూడా మెరుగుపరుస్తాయన్నారు. కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, విద్యార్థులను క్రీడల్లో చురుకుగా పాల్గొనమని, ఇది వారి భవిష్యత్తును మెరుగుపరుస్తుందని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు విద్యార్థులలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచడంలో ముఖ్య పాత్ర పోషించాయి.

# బాధితులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

**– ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ**



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందన్నారు. సత్తెనపల్లి మండలంలోని నందిగామ గ్రామానికి చెందిన గొట్టిపాటి శ్రీనివాసరావు కి రూ. 1,06,239, రెంటపాళ్ళ గ్రామానికి చెందిన నంబూల జస్వంత్‌కి రూ. 79,698, సత్తెనపల్లి పట్టణానికి చెందిన సాకి అమర వాణికి రూ. 62,729, రాజుపాలెం మండలం కోట నెమలిపూరి గ్రామానికి చెందిన వేపూరి రామయ్యకి రూ. 58,714ల చెక్కులను సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ హెూదాల్లో వున్న నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అడిగొప్పుల గ్రామంలో గుర్తు తెలియని శవం కలకలం

**దుర్గి మేజర్ న్యూస్ :**

పల్నాడు జిల్లా దుర్గి మండలం అడిగొప్పుల గ్రామంలో ఓ పాడు బడిన బావిలో గుర్తు తెలియని వ్యక్తి శవం శుక్రవారం బయటపడింది. సమాచారం అందుకున్న ఎస్సై సుధీర్ కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శవం దాదాపు నాలుగు రోజుల క్రితమే బావిలో పడ్డట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు. మృతుడి శరీరంపై ఉన్న తెల్ల చొక్కా దుస్తుల తెల్ల బనియను నల్ల లుంగీ , గుర్తింపు కోసం ఆధారంగా విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. శవాన్ని బావి నుంచి బయటకు తీసి మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించనున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు పోలీసులు పేర్కొన్నారు.




# భవిష్య హై స్కూల్ లో హెచ్ఐవి /ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహనా కార్యక్రమము

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహన కార్యక్రమం సత్తెనపల్లిలోని భవిష్య హై స్కూల్ నందు ఈ రోజు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి హెడ్ మిస్ ఉమా కల్యాణి , అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు, సత్తెనపల్లి ఏరియా హెల్త్ సెంటర్ ఐసిటిసి కౌన్సిలర్ రఘునాథ్ పాల్గొనటం జరిగింది. కల్యాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలని, డ్రగ్స్ వినియోగం చట్ట రిత్య నేరమని తెలియజేసారు, చదువుపట్ల ఏకాగ్రత ఉండాలి అని,ఫోన్స్ వాడకం తగ్గించాలని సూచించారు . ఐసిటిసి కౌన్సిలర్ రఘునాథ్ మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, మాదక ద్రవ్యాల వినియోగం, హెచ్ఐవి పై పోరాటంలో యువత పాత్ర చాల ముఖ్యమని, యవ్వన దశలో ఉన్న యువత సరియైన లక్ష్యంతో తమ జీవితంలో విజయం సాధించాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు. హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు ఒఆర్డబ్ల్యులు నాగలక్ష్మి గారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు 2 నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు. ఈశ్వర్ గారు మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి కోరారు. జ్యోతి గారు హెచ్ఐవి/ఎయిడ్స్ పై మూడ నమ్మకాలు, అపోహలు గురించి మాట్లాడారు, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు. మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్‌పై అపోహలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చని చెప్పటం జరిగింది. పిఈ లు శాంత కుమారి ,సుజాత ,విజయకుమారి ,లక్ష్మి బై,నాగూర్ బాషా ,ఎస్తేర పాల్గొన్నారు.



# సర్వ విఘ్నాలు తొలగిపోవాలి

**– వినాయక మండపాల్లో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక పూజలు**



**గుంటూరు నగర ప్రతినిధి, మేజర్ న్యూస్ :**

ప్రతి ఇంటా సర్వ విఘ్నాలు తొలగాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. వినాయకచవితి సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన మండపాలను శుక్రవారం ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో వినాయక విగ్రహాలకు ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆ ప్రాంతంలో అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నదానం చేసి, వారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయకచవితి పండుగ సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ ద్వారా ఐకమత్యం పెరుగుతుందని, పండుగను సంతోషంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు.

# తీర్పులను తెలుగులో వెల్లడించిన న్యాయమూర్తి

**తెనాలి, మేజర్ న్యూస్ :**



మాతృభాష మీద మక్కువతో మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెనాలి ప్రధాన పౌర న్యాయమూర్తి ఏకా పవన్ కుమార్ శుక్రవారం ఐదు వ్యాజ్యములలో తెలుగులో తీర్పు వెలువడించారు. అందులో నాలుగు పౌర దావాలు వాగ్దాన పత్రాల (ప్రామిశరీ నోటుల) మీద దాఖలు చేయబడినవి కాగా మరియెకటి ఒక ముద్దాయి ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించారని భారతీయ శిక్షా స్మృతి క్రింద నమోదు చేయ బడిన వ్యాజ్యము. సదరు న్యాయమూర్తి తాను న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీక రించిన నాటినుండి నేటి వరకూ విభిన్న అంశాలలో తెలుగులో తీర్పులు యివ్వడం జరి గింది. గృహహింస నుండి మహిళల రక్షణ చట్టం క్రిందా, అటవీ శాఖ చట్టము క్రింద, వ్యక్తిగత చీటీలను అనుమతులు లేకుండా మోసం చేసిన వ్యాజ్యములలోనూ, సహకారచట్టాల పరిధిలో మోసం చేసిన వాటిలోనూ, ముస్లిమ్ వివాహ రద్దు వ్యాజ్యములలోనూ, వాగ్దాన పత్రాల వ్యాజ్యములలోనూ, హక్కు గుర్తింపు పౌర దావాలలోనూ, తగాదా, దొమ్మీ వ్యాజ్యముల వంటి విభిన్న అంశాలపై తెలుగులో తీర్పులనిచ్చి, తమ వ్యాజ్యము ఎందుకు గెలిచారో, ఎందుకు ఓడిపోయారో వారికి అర్థమయ్యే విధంగా న్యాయ పరిపాలన సాగితే బాగుంటుందనే భారత ఉన్నత న్యాయస్థాన సూచనలను అనుసరిస్తూ వారు తెలుగులో తీర్పులనిస్తున్నారు. తెలుగుపై వారికి ఉన్న అభిమానాన్ని అవకాశం వచ్చినప్పుడల్లా ప్రదర్శిస్తూ, సహచర న్యాయమూర్తుల, న్యాయవాదుల, కక్షిదారులకు అర్దమయ్యేవిధంగా తీర్పులిస్తున్నారు.

# విజేత హై స్కూల్ లో ఘనంగా తెలుగు భాష దినోత్సవం



**వినుకొండ మేజర్ న్యూస్ :** తెలుగు వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవాన్ని పట్టణంలోని శ్రీ విజేత హైస్కూల్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత "గిడుగు" చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులార్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ కావూరి సాయికుమార్, ఆవులమంద బ్రాహ్మయ్యలు మాట్లాడుతూ తెలుగు భాష గ్రాంధికం నుండి వాడుక భాషలో కి రావటానికి ఉద్యమించిన గిడుగు వెంకట రామమూర్తి సేవలు అభినందనీయమన్నారు. సామాన్యులకు అర్థం కాని భాష ఎందుకు అని ప్రశ్నించి, సామాన్యులకు అర్థమయ్యేలా వాడుక భాషలో సాహిత్యం ఉండాలని గిడుగు పోరాడారని తెలిపారు. వాడుక భాష అమలు కోసం "గిడుగు" సాగించిన పోరాటనికి గుర్తుగా మనం ఈ రోజు తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. వాడుక భాష అన్ని వర్గాల ప్రజలకు అర్థమవుతుందని, తద్వారా ఎన్నో విషయాలు సామాన్యులకు తెలుసుకొనే వీలు కలిగిందాన్నారు. గిడుగు భాష వేత్తగానే కాక గొప్ప సంఘ సంస్కర్తగా, బాహుబశావేత్తగా పేరు తెచ్చుకున్నారని వారు కొనియాడారు. తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. విద్యార్థులు తెలుగు భాషలో పట్టు సాధిస్తేనే ఇతర భాషలలో ఎన్నో విషయాలను తెలుసుకోగలరని చెప్పారు. అనంతరం తెలుగు భాషలో నిర్వహించిన వకృత్వ, క్విజ్, గేయాలాపన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహ చట్టాలపై అవగాహన సదస్సు




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మండల న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ అవగాహన సదస్సు చైల్డ్ మ్యారేజ్ ప్రప్రోహిబిషన్ యాక్ట్ 2006(బాల్య వివాహాల పై చట్టాల గురించి , క్రోసూరు లోనీ,(చెంచు కాలని)ఎస్టి కాలనీ పాఠశాలలొ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి లాయర్ వీరయ్య మాట్లాడారు ఈ కార్యక్రమంలో పద సంస్థ కోఆర్డినేటర్ మరియు పేరా లీగల్ వాలంటీర్ తోటకూర యోహాను రాజుగారు,క్రోసూరు అచ్చంపేట మండల పేరా లీగల్ వాలంటీర్ ఎస్ . తిమోతి, కాలనికి సంబంధించినటువంటి పిల్లల యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుష్పలత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్ :**

వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో ఈనెల 21వ తేదీన దోపిడి దొంగల చేతిలో దారుణంగా హత్యగావించిన ఆలపాటి పుష్పలత కుటుంబాన్ని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు శుక్రవారం పరామర్శించారు. మృతురాలి భర్త ఆలపాటి రవిని పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటన అత్యంత దురదృష్టకరమని, రవికి జరిగిన నష్టం బాధాకరమన్నారు. బంగారం కోసం దోపిడి దొంగలు పుష్పలతను హత్య చేశారని సమాచారం తెలియగానే వెంటనే తాను జిల్లా ఎస్పీతో మాట్లాడడం జరిగిందని, స్వయంగా ఎస్పీ సంఘటన ప్రాంతానికి వచ్చి విచారించడం, వేలిముద్రల సేకరణ, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి విచారణ చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. రవి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, దోపిడి దొంగలను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి తెలిపారు. ఇలాంటి సంఘటనలు మరి ఎక్కడ పునరావతం కాకుండా కఠిన చర్యలు తీసుకునే విధంగా పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జరుగుతుందన్నారు. చీఫ్ విప్ జీవి వెంట కూటమి నాయకులు ఉన్నారు.



## అడిగిన వారికి లేదనకుండా చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం

**– విమర్శలు చేసేవారు ఒక్కసారి ప్రభుత్వాస్పత్రులకు రావాలి – సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**





**వినుకొండ మేజర్ న్యూస్ :** అడిగిన వారికి లేదనకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎంఆర్ఎఫ్ సాయం అందిస్తున్నారని తెలిపారు చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వైకాపా ప్రభుత్వం 5ఏళ్లలో చేసిన సాయాన్ని కూటమి ఏడాదిలో అధిగమించడమే అందుకు నిదర్శనమని పేర్కొన్నారు. జగన్ రూ. 10 లక్షల కోట్ల అప్పులు వారసత్వంగా ఇచ్చినా ఆగని సంక్షేమం, అభివృద్ధి, సీఎంఆర్ఎఫ్ సహాయ పంపిణీలే చంద్రబాబు–అతడికి మధ్య తేడా అన్నారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో 73 మంది లబ్ధిదారులకు రూ. 38.43 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలో రూ. 500 కోట్లు పైగా, వినుకొండ నియోజక వర్గంలో 832 మంది లబ్ధిదారులకు రూ. 5 కోట్ల 79 లక్షల 49 వేల 978 సీఎంఆర్ఎఫ్ సాయం చేశామన్నారు. అనారోగ్యంతో ఇబ్బందులు పడుతూ.. సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో సంప్ర దిస్తే తప్పక సాయం లభిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగానే రూ. 1129 కోట్లతో 4,472 గ్రామాల్లో ఏర్పాటుచేయనున్న విలేజ్ క్లీనిక్‌ల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు చీఫ్‌విప్ జీవీ. అక్కడికే వైద్యులు వచ్చి పరీక్షలు చేసి మందులు ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 5ఏళ్ల వైకాపా ప్రభుత్వంలో ఆస్పత్రులకు వెళితే కనీసం ఔషధాలు లేని దుస్థితులు చూశామన్నారు. ఆస్పత్రుల్ని నిర్వీర్యం చేయడమే కాక నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడా రని మండిపడ్డారు. బొల్లా వచ్చినా మంచి వైద్యం, మందులిచ్చి పంపిస్తాం. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగానే స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో మందుల్లేవు, మందులు అమ్ముకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే బొల్లాబ్రహ్మనాయుడు చేసిన ఆరోపణలపైనా తీవ్రంగా స్పందించారు చీఫ్‌విప్ జీవీ. దమ్ముంటే వచ్చి ఆ విషయం నిరూపించాలని సవాల్ చేశారు. ఆయనే వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం, నెంబర్–1 మందులు ఇచ్చి పంపిస్తామన్నారు. నోటికొచ్చినట్లు విమర్శలు చేసే ముందు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని హెచ్చరించారు. నోరు అదుపులో పెట్టుకుని నిజాలు మాట్లాడితే బావుటుందని హితవు పలికారు. బొల్లా పాపం పండింది కాబట్టి ప్రజలు చిత్తుగా ఓడించినా బుద్ధి రాలేదని చురకలు వేశారు. వారి హయాంలో స్థానిక ప్రభుత్వాస్పత్రుల్లో రోజుకి 10 మంది ఓపీ కూడా ఉండేది కాదని, ఇప్పుడది 100 పైగా నమోదవుతోందన్నారు. అందుకే విమర్శలు చేసే బొల్లా అతడి టీమ్‌లో ఎవరైనా ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తే స్వయంగా వాళ్లకే అన్నీ నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న స్త్రీ శక్తి సభను విజయవంతం చేయండి

**– గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పిలుపు**





**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని నందమూరి తారకరామారావు వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం గురజాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, 2014లో ఆత్మగౌరవ యాత్ర సెప్టెంబర్ 1వ తేదీ నుంచి గురజాల నియోజకవర్గం నుంచి ప్రారంభించడం జరిగిందన్నారు. సెప్టెంబరు 1వ తేదీ ఒక చరిత్రత్మకమైన రోజు అనీ, 2014లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించటానికి గురజాల ఆత్మగౌరవ యాత్ర ప్రముఖ పాత్ర వహించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పటం జరిగిందన్నారు. 2013 సెప్టెంబర్ 1 ఆ రోజు రాష్ట్ర విభజన తెలంగాణలో, ఆంధ్రాలో భావవుద్వేగమై రాష్ట్రంలోని ఏ నియోజకవర్గం నుండి ప్రచారం ప్రారంభించాలన్నా ముందుకు రాని పరిస్థితుల్లో గురజాల నియోజక వర్గం నుండి ప్రచారం ప్రారంభించటం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించటం గమనార్హం. సెప్టెంబర్ 1 ప్రాముఖ్యత దృష్టిలో పెట్టుకొని అదే రోజు స్త్రీ శక్తి విజయోత్సవ సభను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఒక అరుదైన గౌరవం తెలుగుదేశం పార్టీతోనే వస్తుందని, ఎన్ని వందల కోట్ల రూపాయలు ఆస్తి ఉన్నా ఎవరు నిన్ను పలకరించేవారు ఉండరు. అదే రాజకీయాలలో ఒక చిన్న పదవిలో ఉన్నా ఒక అరుదైన గౌరవం ఈ పసుపు జెండా ఇస్తుందన్నారు. ఈ విషయం గుర్తుపెట్టుకోవాల్సిందిగా మరిమరీ తెలియజేస్తున్నానన్నారు. అందుకే నేను మీ అందరినీ కోరేది ఇటువంటి వివాదాలకు వెళ్ళవద్దు, సమస్యలు ఉంటే నా వద్దకు తీసుకురండి సమస్య పరిష్కరించుకుందాం అన్నారు. ఈ చారిత్రాత్మకమైన సెప్టెంబర్ ఒకటవ తేదీన స్త్రీ శక్తి సభను 20వేల మంది మహిళలతో కనివిని ఎరుగని రీతిలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు . ఈ సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి దగ్గుబాటి రవి, హోం శాఖ మాత్యులు అనిత, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, గుంటూరు 2 ఎమ్మెల్యే గల్లా మాధవి, అదేవిధంగా జిల్లా శాసనసభ్యులు పాల్గొంటారన్నారు. ప్రతి మహిళ ఈ యొక్క సభ విజయవంతం కావడానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్లమెంటు నియోజకవర్గం, మండలం, గ్రామ, వార్డు, బూత్ స్థాయి పదవుల నియామకం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి,యరపతినేని నిఖిల్, మున్సిపల్ చైర్మన్ కొత్త చిన సుబ్బారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి, నాగార్జునసాగర్ నీటి సంఘం చైర్మన్ పులుకూరి కాంతారావు, డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, బాబావలి, బడి గుంచల వెంకటేశ్వర్లు, ముస్లిం మైనార్టీ నాయకుడు సయ్యద్ అమీర్ అలీ, గురజాల నియోజకవర్గ వివిధ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## బైక్ పై వచ్చి దర్జాగా నివాస గృహంలో చొరబడి చోరీ

**– సుమారు రూ. 4 లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులు, రూ. 45వేల నగదు దోచుకుని ద్విచక్ర వాహనం వదిలి పరారైన దుండగులు**

**–ద్విచక్ర వాహనం సీటు కవర్ లో మూడు నెంబరు ప్లేట్లు, ఒక ఇనుప రాడ్డు ఉన్నట్లు గుర్తించిన స్థానికులు – నిడమర్రు లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన చోరీ ఘటన**

**మంగళగిరి, మేజర్ న్యూస్:** రాత్రివేళ దర్జాగా బైక్ పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని దుండగులు ఓ నివాస గృహంలోకి చొరబడి చోరీకి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాల మేరకు... మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నిడమర్రు కు చెందిన సీహెచ్ కురంగేశ్వరరావు ఈ నెల 24వ తేదీ రాత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికై బయలుదేరి వెళ్లి రెండు రోజుల అనంతరం ఈనెల 26వ తేదీన ఇంటికి తిరిగి వచ్చారు. అయితే అంతక ముందు రోజు రాత్రి ఈ నెల 25వ తేదీన గుర్తు తెలియని ఇద్దరు దుండగులు ద్విచక్ర వాహనంపై కురంగేశ్వరరావు నివాసం వద్దకు చేరుకున్నారు. ద్విచక్ర వాహనాన్ని రోడ్డుపై నిలిపిన దుండగులు గేటు దూకి కురంగేశ్వరరావు నివాసంలోకి చొరబడ్డారు. నివాస గృహం లోపల తలుపు తాళాలు పగులగొట్టారు. బీరువా తాళాలను సైతం బద్దలు కొట్టి దుస్తులను, ఇతర వస్తువులను చిందర వందరగా పడవేశారు. బీరువాలో దాచిన షుమారు 30 గ్రాముల బంగారపు గొలుసు, బంగారపు బుట్టలు, బంగారపు మ్యాటీలు, చెవి పోగులతో పాటు కిలోకు పైగా బరువు కలిగిన రెండు వెండి కుందులు, వెండి చెంబు, రెండు వెండి గంధపు గిన్నెలు, జత వెండి పట్టీలతో పాటు రూ. 45వేల నగదును దోచుకుని పారిపోయారు.

**ద్విచక్ర వాహనం వదిలి దుండగుల పరారీ...**

కాగా నివాస గృహంలో చోరీకి పాల్పడిన గుర్తు తెలియని దుండగులు తమ ద్విచక్ర వాహనాన్ని వదిలి పారిపోయారు. తిరుపతి దైవ దర్శనానికి వెళ్లిన కురంగేశ్వరరావు నివాస గృహంలో ఏదో అలికిడి రావడంతో అనుమానం వచ్చిన స్థానికులు బయటకు వచ్చి చూశారు. అయితే బయట గేటుకు వేసిన తాళం అలాగే ఉండటంతో నివాసంలో ఏదైనా పిల్లి అలికిడి చేసి ఉంటుందని భావించారు. అయితే కురంగేశ్వరరావు నివాసం సమీపంలో గుర్తు తెలియని ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసిన ఉండటంతో స్థానికులకు అనుమానం వచ్చి అక్కడే కాపాలాగా ఉన్నారు. ద్విచక్ర వాహనం సీటు కవర్ లో మూడు నెంబరు ప్లేట్లు, ఒక ఇనుప రాడ్డు ఉన్నట్లు గుర్తించారు. స్థానికులు తమ ద్విచక్ర వాహనం వద్ద కాపలాగా ఉండటాన్ని గమనించిన దుండగులు దొంగతనం అనంతరం బాధితుడు కురంగేశ్వరరావు నివాస గృహం వెనుక వైపు గోడ దూకి చాకచక్యంగా పరారయ్యారు. దీంతో బాధితుడు కురంగేశ్వరరావు తన నివాసంలో చోరీ జరిగినట్లు మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్పందించిన పోలీసులు హుటా హుటీన చోరీ జరిగిన నివాస గృహానికి చేరుకుని గుంటూరు నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిడమర్రు లోని నివాస గృహంలోకి గుర్తు తెలియని ఇద్దరు దుండగులు చొరబడి షుమారు రూ. 4లక్షల విలువైన బంగారు, వెండి వస్తువులతో పాటు రూ. 45వేల నగదును దోచుకెళ్లినా రూరల్ పోలీసులు మీడియాకు తెలియపర్చకుండా గోప్యంగా వ్యవహరించడం అంతుబట్టని ప్రశ్నగా మారింది. రూరల్ పోలీసులు నిడమర్రు నివాసంలో ఇంత పెద్ద ఎత్తున భారీ దోపిడీ జరిగితే మీడియా కు కనీస సమాచారం అందించకపోవడం గమనార్హం.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..
టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307
ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116
విలేఖరులు కావలెను..
వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి